### *DEPARTMENT OF NATIONAL SERVICE SCHEME*

**Name of the program :** Blood Donation camp

**Date:** 01-02-2025

**Venue:** Survey Lab**,** LBRCE, Mylavaram.
**Total no.of Donors:** 69
**Activity Report**

LBRCE-NSS Unit had conducted a Blood Donation camp in association with Indian Red Cross society Vijayawada and donated 69 units of Blood to Government Hospital, Vijayawada on 01.02.2025. The college NSS Unit along with student volunteer's initiated blood donation camp at LBRCE. Dr. K. Appa Rao Principal and Dr B.Ramesh Reddy Vice-Principal inaugurated the Event. And students donated 69 units of Blood to Indian Red Cross society, Vijayawada. Dr. B Siva Hari Prasad, NSS Programme Officer addressed the gathering and conveyed the precautionary measures after donation of blood.

**Snapshots of the Program**




**Dr. K.Appa Rao,Principal of LBRCE inaugurate the event**




**Students donated the blood at Blood Donation camp**




**Dr. K. Appa Rao, Principal distributed the blood donation certificates to the blood donated students**

**Press Clippings:**

## రక్తదానంతో పునర్జన్మను ప్రసాదించడమే-డా.కె.అప్పారావు





**మైలవరం,ఫిబ్రవరి 1 (వార్తాప్రభ) :** స్వచ్ఛందంగా రక్తదానం చేయటం వల్ల ప్రమాదాలలో ఉన్న వారి జీవితానికి తిరిగి పునర్జన్మను ప్రసాదించ డమేనని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు అన్నారు. శని వారం కళాశాల యన్.యస్.యస్. యూనిట్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ, ఎన్టీఆర్ జిల్లా వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రిన్సిపాల్ ప్రారంబిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానం అని తెలిపారు.విద్యార్థిని, విద్యార్థులు రక్తదానం చేయటం వల్ల ఆపదలో ఉన్న వారిని, పేద వారిని ఆదుకోవచ్చు అని తద్వారా వారి జీవితంలో వెలుగులు నింపవచ్చని అన్నారు.ఆరోగ్యవంతులుగా వున్న యువతీ, యువకులు స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని కోరారు.రక్తదానంలో ఉన్న అపోహలను తొలగించుకొని రక్తదానం చేయుటకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.ఎస్.మదన్ మోహన్ ప్రసంగిస్తూ విద్యార్థిని, విద్యార్థులకు రక్తం త్వరగా ఉత్పత్తి అవటానికి ఏ యే జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు.విద్యార్థిని విద్యార్థులు ఇచ్చే రక్తాన్ని తలసేమియా వ్యాధి గ్రస్తులకు ఉచితంగా అందిస్తున్నా మని వెల్లడించారు.కళాశాల యన్.యస్.యస్.ప్రోగ్రాం ఆఫీసర్ డా.బి.శివ హరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రమాదాల బారిన పడిన వారికి, ఆస్పత్రి లో వివిధ కారణాల వలన చికిత్స పొందుతున్న వారికి తమ కళాశాల యన్.యస్.యస్.యూనిట్ ద్వారా ఎల్లవేళల సహాయం చేస్తున్నామని, రాబోయే రోజుల్లో కూడా కొనసాగిస్తామ ని తెలిపారు.ఈ కార్యక్రమంలో 65 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.రక్తదాన శిబిరాన్ని నిర్వహించినందుకు కాలేజ్ యన్.యస్.యస్ ప్రోగ్రాం అధికారి డా.బి.శివ హరి ప్రసాద్ ని మరియు విద్యార్థులను ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు అభినందించారు.ఈ కార్యక్రమంలో యన్.యస్.యస్.ప్రోగ్రాం ఇంచార్జ్ ఎస్.ఉమామహేశ్వర రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ మైలవరం సబ్ బ్రాంచ్ డా.బి.శివ హరి ప్రసాద్, ఇండియన్ రెడ్ క్రాస్ ట్రెజరర్ మరియు సెక్రటరీ మైలవరం సబ్ బ్రాంచ్ గూడూరు నాగిరెడ్డి, రెడ్ క్రాస్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్తదానం -ప్రాణదానంతో సమానం..







**మైలవరం,కృష్ణజ్యోతి :** యల్.బి.ఆర్.సి.ఇ కళాశాల, యన్.యస్.యస్. యూనిట్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా సౌజన్యంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంను కళాశాల ప్రిన్సిపల్ కె.అప్పారావు శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు రక్త దానం చేయటం వల్ల ఆపదలో ఉన్న వారిని, పేద వారిని ఆదుకోవచ్చుని తద్వారా వారి జీవితంలో వెలుగులు నింపవచ్చని, రక్తదానం అనేది ప్రాణదానం తో సమానం అని అన్నారు. ఆరోగ్యవంతులుగా వున్న యువతీ, యువకులు స్వచ్ఛందంగా రక్త దానానికి ముందుకు రావాలని తెలిపారు. అలాగే స్వచ్ఛందంగా రక్త దానం చేయటం వల్ల ప్రమాదాలలో ఉన్న వారి జీవితానికి తిరిగి పునర్జన్మను ప్రసాదించవచ్చని రక్త దానంలో ఉన్న అపోహలను తొలగించుకొని రక్తదానం చేయుటకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు.విద్యార్థిని, విద్యార్థులకు రక్తం త్వరగా ఉత్పతి అవటానికి ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపారు.విద్యార్థిని ,విద్యార్థులు ఇచ్చే రక్తాన్ని తలసేమియా వ్యాధి గ్రస్తులకు ఉచితంగా అందిస్తున్నామని తెలియప రిచారు.ప్రమాదాల బారిన పడిన వారికి, ఆస్పత్రిలో వివిధ కారణాల వలన చికిత్స పొందుతున్న వారికి తమ కళాశాల యన్.యస్.యస్.యూనిట్ ద్వారా ఎల్లవేళల సహాయం చేస్తున్నామని, రాబోయే రోజుల్లో కూడా కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో 65 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేసారు. ఈ సందర్భంగా ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించినందుకు యల్.బి.ఆర్.సి.ఇ.యన్.యస్.యస్ ప్రోగ్రాం అధికారి డా.బి.శివ హరి ప్రసాద్ ని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు అభినందించారు.. ఈ కార్యక్రమ ంలో యన్.యస్.యస్.ప్రోగ్రాం ఇన్ ఛార్జ్ ఎస్.ఉమామహేశ్వర రెడ్డి,ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ మైలవరం సబ్ బ్రాంచ్ డా.బి.శివ హరి ప్రసాద్,గూడూరు నాగిరెడ్డి ఇండియన్ రెడ్ క్రాస్ ట్రెజరర్,సెక్రటరీ మైలవరం సబ్ బ్రాంచ్, రెడ్ క్రాస్ సిబ్బంది,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు...

| | |
|---|---|
| **Dr. B Siva Hari Prasad** | **Dr. K.Appa Rao** |
| **NSS Programme Officer** | **Principal** |